www.vastavam.in

# వాస్తవం.ఇన్

డిజిటల్ పత్రిక

ఎడిటర్: దండుగుల శ్రీనివాస్


News you can trust

| శుక్రవారం | 30-05-2025 |




కాంగ్రెస్ జైహింద్ ర్యాలీ

# ఫామ్‌హౌజ్‌లో.. డ్రగ్స్ పార్టీ సమాచారం ఇచ్చిందెవరు..?



## కవిత శిబిరం నుంచే లీకా..?





**త్వరలో బహిష్కరణ.. కొత్త పార్టీ ఆవిష్కరణ..**

**కవిత కోసమే ఎంపీ ఎన్నికల్లో బీజేపీతో రాజీ...!**

**అభ్యర్థుల ఎంపికలో రహస్య అవగాహన..!!**

తీహార్ జైలులో ఉన్నప్పుడే కవిత కక్షతో రగిలిపోయారా..?

తన తండ్రి కేసీఆర్‌కు అత్యంత అనుచరుడైన వ్యక్తిని కాపాడి ఆయనను సంతోషపెట్టి తనను బలి చేశారని రగిలిపోయారా..? తండ్రి తనపట్ల సరైన మమకారం చూపలేదని బాధపడ్డారా..?

కన్నబిడ్డగా తనకు సరైన సహకారం అందించలేదని భావించారా..?

జైలు నుంచి విడుదల కాగానే ఆమె కాంగ్రెస్‌కు కోవర్టుగా మారారా..?

జన్వాడలో కేటీఆర్ ఫామ్‌హౌజ్ లో డ్రగ్స్‌పార్టీ జరుగుతుందని పోలీసులు దాడి చేసిన కేసులో ఆమె అనుచరులే సమాచారం అందించారా..? ప్రస్తుత పరిణామాలు చూస్తే అవుననే అనిపిస్తుంది.

(మ్యాడం మధుసూదన్
సీనియర్ పాత్రికేయులు)

సొంత గూటి నుంచి వచ్చిన సమాచారంలో కేటీఆర్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడని, ఆ సమాచారం ఎక్కడి నుంచి వచ్చిందనేది తరువాత బట్టబయలు అయ్యిందని ప్రస్తుతం వెలుగు చూస్తున్న సత్యాలు.

ప్రస్తుతం ఉద్యమనేత, బీఆరెస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఓ వింతైన చేదు అనుభవాన్ని చవిచూడాల్సి వస్తున్నది. తాను కాపాడుకున్న కంటిరెప్పనే కాటేస్తుందని ఆయన ఊహించలేదు. ఏ కన్నకూతురు కోసం రాజీపడి అధికారాన్ని కోల్పోయారో, ఎవరి కోసం ఎంపీ ఎన్నికల్లో రాజీపడ్డారో.. వారే తిరుగుబాటు చేసి ప్రత్యారోపణలు చేస్తుండటం ఆయనను కుంగదీస్తున్నది. లిక్కర్ స్కాంలో తొమ్మిది నెలల పాటు అండర్ ట్రయల్ ఖైదీగా కఠిన కారాగార జీవితాన్ని అనుభవించిన కవిత.. తనను సొంత మనుషులే అన్యాయం చేశారని ఆవేదనతో రగిలిపోయారని, జైలు నుంచి విడుదల కాగానే తన ప్రతాపం చూపడం మొదలు పెట్టారని తెలుస్తోంది.

తన రక్తం పంచుకు పుట్టని తన అనుచరుడైన వ్యక్తిని కాపాడిన తండ్రి.. తన విషయంలో ఉదాసీనంగా వ్యవహరించాడని బాధతో ఆమె రగిలిపోతున్నట్టు.. అందుకే జైలు నుంచి విడుదలైన వెంటనే ధిక్కార స్వరం వినిపిస్తూ.. దేవుడు దయ్యాల మాట మాట్లాడినట్టు తెలుస్తున్నది. కవిత తన తండ్రిపైనే ధిక్కార లేఖను సంధించినట్టు వాస్తవం ముందే బయట పెట్టిన విషయం తెలిసిందే. ఆమె అమెరికా నుంచి వచ్చే సమయంలోనే ఈ లేఖ విడుదల కావడం కలకలం సృష్టిస్తోంది. మొదట కేసీఆర్ శిబిరం నుంచే లేఖ విడుదలైందని ప్రచారం జరిగినప్పటికీ, కవిత అనుచరులే దాన్ని బయట పెట్టారని కేసీఆర్ శిబిరం ఇప్పుడిప్పుడు నిర్ధారణకు వస్తోంది. జైలు నుంచే అంతర్గత విభేదాలు మొదలైనప్పటికీ, వరంగల్ రజతోత్సవ సభతో ఇది మరింత ముదిరింది. రజతోత్సవ సభలో జిల్లా నాయకులకు ప్రాధాన్యతను ఇవ్వాలని, బడా నాయకత్వం పెద్దగా జోక్యం చేసుకోరాదని కేసీఆర్ చెప్పిన సూచనను కవిత బేఖాతరు చేశారు. అదే సమయంలో కేసీఆర్ .. హరీశ్‌రావు కూడా గీత దాటారని కన్నెర్ర చేశారు. ఆయన పాత్ర కూడా పరిమితం చేశారు. అలిగిన హరీశ్‌రావును కేటీఆర్ బుజ్జగించి తిరిగి ఆయనను కేసీఆర్ శిబిరంలోకి తీసుకొచ్చి శాంతింపజేశారు. అదే సమయంలో కవిత ఎవరితో సంబంధం లేదన్నట్టు దూసుకుపోవడం జిల్లాల వారీగా పర్యటించడం తండ్రి కేసీఆర్‌కు నచ్చలేదు. అప్పట్నుంచి మరింత దూరం పెరిగింది.

### కవిత కోసం బీజేపీతో రాజీ..

**ఎంపీ ఎన్నికల్లో పరోక్ష దోస్తీ..**

తీహార్ జైలులో అండర్ ట్రయల్ ఖైదీగా తీవ్ర అనారోగ్యం పాలైన క్రమంలో తల్లడిల్లిన తండ్రి కేసీఆర్.. కవితను విడుదల చేయించడానికి చేయని ప్రయత్నం లేదు. అదే సమయంలో కేటీఆర్‌తో పాటు హరీశ్‌రావును కూడా ఢిల్లీకి పంపించి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ బెయిల్ కోసం బీజేపీ అగ్రనాయకులతో కూడా సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తున్నది. ఇదే క్రమంలో వచ్చిన ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అగ్రనాయకత్వంతో రాజీ పడాల్సి వచ్చిందని తెలుస్తోంది. అభ్యర్థుల ఎంపికలో కూడా పెద్దగా శ్రద్ధ వహించకుండా పరోక్షంగా బీజేపీకి సహకరించారనే ఆరోపణలున్నాయి. ఎవరి కోసమైతే రాజీ పడ్డారో.. ఆమెను ఈ రోజు శాపమై వెంటాడుతున్నది.

### జైలునుంచి వచ్చాక దూకుడు పెంచిన కవిత

వాస్తవానికి, కవిత జైలు నుంచి విడుదలైన తరువాత కేసీఆర్ ఆమెను పిలిపించి రాజకీయంగా దూకుడు వద్దని, ఆచితూచి వ్యవహరించాలని, ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెల్లుబుకుతున్న క్రమంలో తొందరపాటు వద్దని చెప్పారు. కానీ కవిత తన సహజ శైలిలో, తన అన్న కేటీఆర్ కంటే కూడా దూకుడుగా ప్రవర్తించారు. సామాజిక తెలంగాణ, మహిళా తెలంగాణ అనే నినాదంతో ముందుకు కదిలారు. వాస్తవానికి, సామాజిక తెలంగాణ అంటే ఎటువంటి సమస్యలు వస్తాయో కేసీఆర్ కవితకు వివరించారు. అయినా ఆమె ఖాతరు చేయలేదు. అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు సామాజిక తెలంగాణ సాధ్యం కాలేదని ఎదురు ప్రశ్నించారు. అక్కడ్నుంచే ఆమె తన స్పీడ్‌ను పెంచారు. కాంగ్రెస్‌తో కూడా పరోక్ష సంబంధాలు మెరుగుపరుచుకున్నట్టు ఆరోపణలున్నాయి. ఆమె మాటకు రేవంత్ సర్కార్‌లో చాలా చెల్లుబాటు జరిగిందని, ఆమె అనుచరులకు భారీ ఎత్తున చాలా పనులు కూడా చేయించిపెట్టారని బలమైన ప్రచారం జరుగుతోంది.

### డ్రగ్స్ పార్టీ గుట్టు రట్టులో కవిత హస్తం..?

ప్రస్తుతం తెగించిన ఆమె .. ఆరు నెలల కిందట జన్వాడ ఫామ్‌హౌజ్‌లో డ్రగ్స్ పార్టీ జరుగుతుందనే సమాచారాన్ని పోలీసులకు చేరవేయడం వెనుక కవిత మనుషుల హస్తం ఉందనే అనుమానాలున్నాయి. ఆ రోజు కేటీఆర్ పార్టీకి హాజరు కాకపోవడం, కుటుంబ సభ్యులు కొంతమందే హాజరుకావడంతో బీఆరెస్ పార్టీకి పెద్ద డ్యామేజీ జరగలేదు. అప్పట్నుంచి కీలకమైన సమాచారాలు ప్రభుత్వానికి ఒక పద్ధతి ప్రకారం చేరుతున్నాయని బీఆరెస్‌లో అనుమానాలు బలపడ్డాయి. ఆ రోజు నుంచి కవితకు, కేటీఆర్‌కు మధ్య అంతరం పెరుగుతూనే ఉంది. ఈ పరిణామాలన్నీ బీఆరెస్ అధినేత కేసీఆర్‌ను తీవ్ర కలవరానికి గురి చేశాయి. కాంగ్రెస్‌కు కోవర్టుగా మారిందన్న అనుమానంతో కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసే పరిస్థితులు మెండుగా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ జాగృతి పేరిట పార్టీని స్థాపించడానికి ఆమె సిద్ధమైతున్నట్టు తెలుస్తున్నది.

# కవిత కాకమ్మ కబుర్లు నమ్మరు..!

**నీచ రాజకీయాలచేసే అలవాటు బీజేపీకి లేదు**

- పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పదినెల్లో రేవంత్ ముంచాడు
- బిఆర్ఎస్ విలీనంపైతనకు తెలియదు
- కవిత మాటలను నమ్మడానికి సిద్దంగా లేరు
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతా
- మీడియాతో ఈటెల రాజేందర్ వెల్లడి




**వాస్తవం, హైదరాబాద్:**

నీచ రాజకీయాలు చేసే అలవాటు బిజెపికి లేదని బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నీచ రాజకీయాలు భాజపాకి అలవాటు లేదు. పదేళ్లలో కేసీఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోయారు. పక్కరాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంటే.. తెలంగాణ వెలవెలబోతోందని వ్యాఖ్యానించారు. అందుకే తెలంగాణలో భాజపా అధికారంలో ఉంటే బాగుండని ప్రజలు భావిస్తున్నారని ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎవరూ కొత్తగా పార్టీ పెట్టబోరని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో అర్థం కావడం లేదని తెలిపారు. భాజపా కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. భాజపా స్టేట్ ఫైట్ తప్ప.. స్ట్రీట్ ఫైట్ చేయదు. అప్పుల ఊబి నుంచి రాష్ట్రం బయటపడాలంటే భాజపా అధికారంలోకి రావాలన్నారు. కవిత తెలంగాణ వాదులను కలవడం నేరం కాదు..కానీ, నాయకులు, కుటుంబీకుల ఫోన్లు ట్యాప్ చేయడం మాత్రం నేరం. ఇవన్నీ నేర్పించింది కేసీఆర్ కాదా? నేతల మధ్య కంచెలు నాటింది కేసీఆర్.. దాన్ని రేవంత్ కొనసాగిస్తున్నారు. కేసీఆర్ ఎదురుపడితే నమస్కారం పెడతా.. అది సంస్కారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు బాధ్యతాయతమైన ఎంపీగా, ఆర్థికశాఖ మాజీ మంత్రిగా హాజరవుతానని ఈటల తెలిపారు. భారాస.. భాజపాలో ఎందుకు విలీనమవుతుంది. మేమెందుకు వారిని చేర్చుకుంటాం. ఉద్యమకారులను కలిసి ఎమ్మెల్సీ కవిత ఏం చేస్తారు. కవిత దగ్గర ఉద్యమకారుల జాబితా ఉందా? మావోయిస్టుల అంశంపై కేసీఆర్ ద్వంద్వ వైఖరి కనబరిచారు. అధికారంలోకి రాకముందే జైలుకు వెళ్లి.. కూర రాజన్నను కలిశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే ఆయనలో భూమికి, ఆకాశానికి మధ్య ఉన్నంత తేడా వచ్చింది. ఇటీవల నిర్వహించిన భారాస సమావేశంలో అపరేషన్ కగార్ ఆపాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు రాశారా అని ఈటల ప్రశ్నించారు. ఇకపోతే కొత్తగా ఎవరు పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదని ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ, బీజేపీలో కలుపుతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు.. బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు.

# బంగ్లా శరణార్థులు, నైజీరియన్లు...
# హైదరాబాద్‌ను వీడని గబ్బిలాలు...

**ఇక్కడే ఉండేందుకు పక్కా ప్లాన్..**

- ఆధార్ కార్డులు సహా సకల సౌకర్యాలు
- నేరాలు చేస్తూ ఇక్కడే ఉండేలా నైజీరియన్లు
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్ వెల్లడి




**వాస్తవం, హైదరాబాద్:**

హైదరాబాదులో నేరాలు చేస్తున్న నైజీరియన్స్‌ను డిపోర్ట్ చేస్తున్నట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. డిపోర్టు చేసిన తర్వాత కూడా చాలా మంది నకిలీ పాస్‌పోర్ట్ లతో ఇండియాలోకి ప్రవేశిస్తున్నారని, అలాంటి వాళ్లను కూడా అరెస్ట్ చేస్తున్నట్లు వెల్లడిరచారు. హైదరాబాద్ లో జోనల్ సైబర్ సెల్స్‌ను ప్రారంభించిన కార్యక్రమంలో ప్రసంగించారు. నైజీరియన్లను వాళ్ళ దేశానికి డిపోర్ట్ చేస్తారని భయంతో ఏదో ఒక కేసులో ఇన్వాల్వ్ అవుతున్నారని సంచలన విషయాన్ని తెలిపారు. చివరికి 498 కేసులో అయిన ఉద్దేశపూర్వకంగా కేసు పెట్టించుకుంటున్నారని సీపీ సీవీ ఆనంద్ వెల్లడిరచారు. నైజీరియన్స్ పై కేసు నమోదు అయితే చట్టపరంగా డిపోర్ట్ చేయలేమని స్పష్టం చేశారు. వారిపై కేసు ట్రయల్ పూర్తి చేసి క్లోజ్ అయ్యే వరకు డిపోర్టు చేయలేమని వివరించారు. బంగ్లాదేశ్ కి చెందిన పౌరులు కూడా శరణార్థులుగా ఇక్కడికి వస్తున్నారని.. ఈ వ్యవహారాన్ని కేంద్ర హెూంశాఖ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అడ్డుదారుల్లో ఇక్కడ ఆధార్ పొందుతున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. ఈ వ్యవహారంలో సాంకేతిక సమస్యలు ఉన్నాయన్నారు. ఉగ్రవాద లింక్స్ ఉన్న సవిరీర్ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తుందని సీపీ స్పష్టం చేశారు. హైదరాబాద్ లో ఎన్ఐఏ నాలుగు చోట్ల సోదాలు చేసిందని.. ఎన్ఐఏ విచారణ, సోదాలకు హైదరాబాద్ పోలీసుల సహకారం అడిగితే చేస్తామని వెల్లడిరచారు. హైదరాబాద్‌లో సవిరీర్‌తో ఇంకా ఎవరెవరికి లింక్స్ ఉన్నాయనే అంశాన్ని ఎన్ఐఏ దర్యాప్తులో బయటికి వస్తాయని తెలిపారు. అలాగే.. ఫోన్ టాపింగ్ కేసులో విచారణ కొనసాగుతుందని సీవీ ఆనంద్ వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని..ప్రస్తుతానికి ఉన్న చర్యలు అన్ని హెూల్డింగ్ లోకి వెళ్లిపోతాయన్నారు. కొత్త పాస్‌పోర్టు జారీ పక్రియ మొత్తం కూడా విదేశీ వ్యవహారాల శాఖ చూసుకుంటుందని.. పాస్‌పోర్టు ఎప్పుడు ఎలా జారీ చేస్తారనే విషయాన్ని తాము కూడా తెలుసుకోవాలన్నారు. ఇంటర్‌పోల్, డిస్పోర్ట్ ఇతర ఇతర చర్యలు అన్ని కూడా హెూల్డింగ్ లోకి పోతాయని వెల్లడిరచారు.